జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## మహబూబ్‌నగర్





నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

గురువారం, జనవరి 15, 2026 పేజీలు: 2


# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - భూత్పూర్, దేవరకద్రల్లో రూ.40 కోట్లకుపైగా పనులకు శంకుస్థాపన



**మహబూబ్‌నగర్, జనవరి 13**
**( ప్రజాజ్యోతి బ్యూరో )**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండేళ్లుగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం నిరంతరంగా అమలు చేస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.
బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల్లో రాష్ట్ర పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ మున్సిపాలిటీలో రూ.10.50 కోట్ల పనులు
భూత్పూర్ మున్సిపాలిటీలో రూ.10.50 కోట్లతో నాగర్‌కర్నూల్ రోడ్డులోని సీతమ్మ కాంప్లెక్స్ నుంచి స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం, భూత్పూర్ చెరువు సుందరీకరణ, ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్ అభివృద్ధి, 1వ వార్డు నుంచి 10వ వార్డు వరకు వివిధ ప్రాంతాల్లో వీడీసీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.50 లక్షలతో హోల్‌సేల్ కమ్ రిటైల్ ఫిష్ మార్కెట్, రూ.3.50 కోట్లతో సారిక టౌన్‌షిప్ వద్ద పార్కు అభివృద్ధి, అమిస్తాపూర్ ప్రాంతంలో రోడ్లు--డ్రెయిన్ల పనులు ప్రారంభించారు. -మిగతా 2లో..



# త్వరలో 10 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల



తెలంగాణ రాష్ట్రంలో వైద్యారోగ్యశాఖను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలోనే వైద్యారోగ్యశాఖలో 10 వేల ఉద్యోగాలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. ఈ నియామకాల ప్రక్రియకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆమోదం తెలిపినట్లు ఆయన స్పష్టం చేశారు.

**10 వేల పోస్టుల నియామకానికి సీఎం నుంచి గ్రీన్ సిగ్నల్**

ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది కొరతను భర్తీ చేయడమే లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టనున్నారు. వైద్యులు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది, సాంకేతిక సిబ్బంది వంటి వివిధ విభాగాల్లో పోస్టులు ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఉద్యోగ భర్తీ ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు మరింత మెరుగవుతాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సౌకర్యాలు విస్తరించనున్నాయని ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే అర్హతలు, దరఖాస్తు విధానం, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడించనున్నారు.

# బైక్‌పై వెళ్తున్న వ్యక్తి ప్రాణం తీసిన చైనా మాంజా

సంగారెడ్డి జిల్లా ఫసల్వాది ప్రాంతంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. బైక్‌పై ప్రయాణిస్తున్న 22 ఏళ్ల యువకుడు అద్వైత్ చైనా మాంజాకు చిక్కి ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదంలో ఆ యువకుడి గొంతు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వివరాల్లోకి వెళితేబీహార్ రాష్ట్రానికి చెందిన అద్వైత్ ఇటీవల సంగారెడ్డిలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ దుర్ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. చైనా మాంజా వినియోగం ఎంత ప్రమాదకరమో మరోసారి ఈ ఘటన స్పష్టంగా చూపింది. ఘటన జరిగిన సమయం స్పష్టంగా తెలియకపోయినప్పటికీ, ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వినిపిస్తోంది.





# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

దేవరకద్ర మున్సిపాలిటీలో రూ.10 కోట్ల పనులు

దేవరకద్ర మున్సిపాలిటీలో రూ.10 కోట్లతో ఆర్ఓబీ క్రింద సీసీ రోడ్లు, పార్కింగ్ సుందరీకరణ, ఫుట్‌పాత్, ల్యాండ్‌స్కేపింగ్, ప్రధాన రహదారి అభివృద్ధి పనులు, రూ.12 కోట్లతో స్పోర్ట్స్ కాంప్లెక్స్, రూ.5 కోట్లతో వరద నీటి డ్రెయిన్లు, రూ.2 కోట్లతో స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులకు మంత్రులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) శంకుస్థాపన చేశారు.

సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి

ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్‌టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ రూ.10 వేల కోట్ల వ్యయం జరుగుతోందని చెప్పారు. పేద కుటుంబాలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం రూ.6 వేల కోట్లను చెల్లిస్తోందని, రైతులకు రూ.21 వేల కోట్లతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసినట్లు తెలిపారు.

విద్య – మౌలిక సదుపాయాల అభివృద్ధి

ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయించినట్లు, దేవరకద్ర, జడ్చర్ల నియోజకవర్గాల్లో పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకున్న అప్పులకు వడ్డీతో పాటు అసలు కలిపి ఏటా రూ.13 వేల కోట్ల భారం పడుతోందని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 90 శాతం పూర్తయిందన్న గత ప్రభుత్వ వాదన అవాస్తవమని, ఉదండపూర్ వరకు భూసేకరణకు రూ.7 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కోయిల్‌సాగర్, కల్వకుర్తి తదితర ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు మళ్లీ ప్రారంభించామని తెలిపారు. దేవరకద్రలో డిగ్రీ కళాశాల, అమృత్ కింద రూ.5 కోట్ల పనులు, 100 పడకల ఆసుపత్రి నిర్మాణం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చొరవతో జరుగుతున్నాయని చెప్పారు. కురుమూర్తి స్వామి దేవస్థానానికి రూ.110 కోట్లతో ఘాట్ రోడ్డు, రోప్‌వే పనులు ప్రారంభించి వచ్చే బ్రహ్మోత్సవాల నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రైతులు పాడి పంటలతో, మహిళలు ఆర్థికంగా బలపడాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేలు నిరంతరం కృషి చేస్తున్నారని, గ్రామాలు, మండలాల్లో అభివృద్ధి పనులే పండుగలుగా మారాయని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా అభివృద్ధికి ప్రజలు మద్దతివ్వాలని ఆయన కోరారు.

# చిన్నమారూర్‌లో చెన్నకేశవ స్వామి,గోదాదేవి కళ్యాణ మహోత్సవం



**భక్తులను పరవశింపజేసిన దివ్య కళ్యాణ వేడుకలు**

చిన్నంబావి,జనవరి 14 (ప్రజా జ్యోతి) చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామంలో చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో చెన్నకేశవ స్వామి,గోదాదేవి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కర్ణం బ్రహ్మేష్ వారి కుటుంబం ఆధ్వర్యంలో, గ్రామ రైతు కమిటీ మరియు గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటు చేశారు.పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ దివ్య కళ్యాణ వేడుకలు భక్తుల హృదయాలను పరవశింపజేశాయి. పాదప్రక్షాళనం, కన్యాదానం, జిలకర-- బెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాలు వంటి శాస్త్రోక్త కైంకర్యాలు వేదమంత్రోచ్చారణల మధ్య అద్భుత వైభవంతో సాగాయి.

ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జి ఎల్లేని సుధాకర్ రావు పాల్గొని, దేశం.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖశాంతులతో విరాజిల్లాలని స్వామివారిని భక్తిపూర్వకంగా ప్రార్థించారు.



గ్రామ ప్రముఖుల సమక్షంలో నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, కర్ణం బ్రహ్మేష్, కర్ణం ప్రమీనయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, గోపి నాయుడు, వెంకటస్వామి, గూడెపు శివారెడ్డి, గుండ వెంకటస్వామి, దాడి శంకర్ రెడ్డి, బోయ మద్దిలేటి, గొల్ల మద్దిలేటి, మేడిపల్లి రవిరెడ్డి, దాసరి సుదర్శన్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కృష్ణ గ్రామంలో ఘనంగా క్షీరలింగేశ్వర స్వామి జాతర రథోత్సవం

**జనవరి 14/ (ప్రజా జ్యోతి)**

కృష్ణా మండల పరిధిలోని కృష్ణ గ్రామంలో ప్రసిద్ధ క్షీరలింగేశ్వర స్వామి జాతర రథోత్సవం బుధవారం భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం స్వామివారిని సుందరంగా అలంకరించిన రథంపై ఊరేగింపుగా తీసుకువచ్చారు. వేదమంత్రోచ్చారణలు, హరిదాసుల కీర్తనలు, మంగళవాయిద్యాల మధ్య రథోత్సవం వైభవంగా సాగింది. భక్తులు రథన్ని లాగేందుకు పోటీపడగా, గ్రామమంతా భక్తి శ్రద్ధలతో పులకించిపోయింది.

జాతర సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసులు, గ్రామపంచాయతీ సిబ్బంది పటిష్టమైన ఏర్పాట్లు చేశారు.

క్షీరలింగేశ్వర స్వామిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పార్టీ కార్యకర్తలు అభిమానులు స్వామివారిని దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు. కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. జాతర విజయవంతంగా ముగియడంతో గ్రామంలో ఉత్సవ వాతావరణం నెలకొంది.



## గుడేబల్లూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. యువకుడు మృతి

**జనవరి 14/( ప్రజా జ్యోతి)**

కృష్ణ మండల పరిధిలోని గుడెబల్లూర్ గ్రామ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. అత్తగారింటికి సంక్రాంతి పండుగకు వచ్చిన అల్లుడు నేతాజీ పని నిమిత్తం బైక్‌పై మరో గ్రామానికి వెళుండగా, వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన నేతాజీ అక్కడికక్కడే మృతి చెందాడు. అదే ఘటనలో ఆకర్షణ్ అనే మరో యువకుడికి గాయాలు కావడంతో అతడిని చికిత్స నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# సిఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు



**మహబూబ్‌నగర్, జనవరి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ఈ నెల 17వ తేదీన మహబూబ్‌నగర్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయుటకు విచ్చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎంవిఎస్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న బహిరంగ సభకు, అలాగే మల్లెబోయినిపల్లి సమీపంలో హెలీప్యాడ్ ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లను ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు పర్యవేక్షించారు. సభను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు.

## బండయ్య గుట్ట వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా కళ్యాణ మహోత్సవం



**కొల్లాపూర్ జనవరి 14 ప్రజా జ్యోతి**

పట్టణంలో బండయ్యకు గుట్ట వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారము రోజు రంగా వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఇట్టి కార్యక్రమానికి అతిథులుగా మాజీ కౌన్సిలర్ నరసింహ రావు స్వామివారి కళ్యాణ మహోత్సవంలో భాగస్వాములు.తదుపరిబండయ్య గుట్ట ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నరసింహారావుకు శాలువాతోసత్కారం.కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఏక్బాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కరెంట్ కృష్ణ కడప ప్రకాష్ కాటమోని వేణు గౌడ్ పసుల వెంకటేష్ వెంకటేష్ యాదవ్ రమేష్ ముదిరాజ్ జయ సుధాకర్ సింగ్ బోరెల్లి మహేష్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో వార్డు మాదిగ జాతి ముద్దుబిడ్డ పసుపుల కృష్ణకి సన్మానం

**కొల్లాపూర్ జనవరి 14 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ 4వ వార్డుకు చెందిన పసుపుల కృష్ణకి ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ మెంబర్గా ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా కొల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చింతలపల్లి మాజీ ఎంపీటీసీ సులిగిరి రామస్వామి మరియు మురలీధర్ రెడ్డి, కొల్లాపూర్ మండల అధ్యక్షులు రామచంద్ర యాదవ్ దళిత జాతి వారసుడు పసుపుల కృష్ణ కు అంబేద్కర్ గౌతమ బుద్ధుని చిత్రపటాన్ని బహుకరించి శాలువతో సన్మానం టిఆర్ఎస్ పార్టీ నేతలు.మా మాదిగ జాతి వారసుడు పసుపుల కృష్ణ ఇంకా భవిష్యత్తులో అంచెలంచెలుగా ఎదగాలని భారత రాష్ట్ర సమితి మరియు కొల్లాపూర్ నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీనర్ డీకే మాదిగ కొనియాడారు.

